# పత్రికా ప్రకటన

## బెంగళూరు ప్రయాణికులకు టీజీఎస్ఆర్టీసీ శుభవార్త

### AC, AJ & AK పుష్పక్ AC ఫీడర్ సర్వీసుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం

### నగర ట్రాఫిక్‌కు చెక్... సమయం ఆదా...

హైదరాబాద్–బెంగళూరు మార్గంలో ప్రయాణించే ప్రయాణికులకు మరింత మెరుగైన, సౌకర్యవంతమైన సేవలు అందించాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) ప్రత్యేక సౌకర్యాన్ని ప్రవేశపెట్టింది. **"Shamshabad (Opp. RGIA Traffic P.S.)"** బోర్డింగ్ పాయింట్‌ను ఎంపిక చేసుకుని సాయంత్రం 6.00 గంటల తరువాత బయలుదేరు హైదరాబాద్–బెంగళూరు సర్వీసులకు రిజర్వేషన్ టికెట్ బుక్ చేసుకున్న ప్రయాణికులు AC, AJ మరియు AK పుష్పక్ ఎయిర్‌పోర్ట్ లైనర్ AC సర్వీసుల్లో శంషాబాద్ వరకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు VC&MD, TGSRTC గారు తెలిపారు.

ప్రస్తుతం మియాపూర్, నిజాంపేట్, జేఎన్‌టీయూ, గచ్చిబౌలి, కొండాపూర్, హాఫీజ్‌పేట్, లింగంపల్లి, మోహిదిపట్నం తదితర ప్రాంతాల నుంచి బెంగళూరుకు వెళ్లే ప్రయాణికులు ముందుగా ఎంజీబీఎస్‌కు చేరుకోవడానికి నగర ట్రాఫిక్‌లో రెండు గంటలకు పైగా ప్రయాణించాల్సి వస్తోంది. ఈ ఇబ్బందిని దృష్టిలో ఉంచుకుని ప్రయాణికుల సమయాన్ని ఆదా చేయడంతో పాటు మరింత సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించేందుకు ఈ ప్రత్యేక సౌకర్యాన్ని టీజీఎస్ఆర్టీసీ అందుబాటులోకి తీసుకువచ్చింది.

**ఈ సౌకర్యాన్ని ఎలా వినియోగించుకోవాలి?**

హైదరాబాద్–బెంగళూరు ప్రయాణానికి రిజర్వేషన్ చేసుకునే సమయంలో **"Shamshabad (Opp. RGIA Traffic P.S.)"** బోర్డింగ్ పాయింట్‌ను ఎంపిక చేసి టికెట్ బుక్ చేసుకున్న ప్రయాణికులు, తమ ప్రయాణ తేదీన అదే రిజర్వేషన్ టికెట్‌ను చూపించి **AC, AJ లేదా AK పుష్పక్ ఎయిర్‌పోర్ట్ లైనర్ AC సర్వీసుల్లో** క్రింది బోర్డింగ్ పాయింట్లలో ఏదైనా ఒక చోట నుంచి **"Shamshabad (Opp. RGIA Traffic P.S.)" వరకు పూర్తిగా ఉచితంగా ప్రయాణించవచ్చు.** అనంతరం అక్కడ తమకు రిజర్వేషన్ ఉన్న బెంగళూరు సర్వీసులో ఎక్కి ప్రయాణాన్ని కొనసాగించవచ్చు.

**AJ, AC & AK పుష్పక్ AC సర్వీసుల బోర్డింగ్ పాయింట్లు (Towards RGIA)**

| PUSHPAK FEEDER BUSES | | |
|---|---|---|
| **AC Route (JBS to RGIA)** | **AJ Route (Miyapur X roads to RGIA)** | **AK Route (Lingampally to RGIA)** |
| JBS – 9490782330 | Miyapur – 7382925896 | Lingampally - 7382925896 |
| Secunderabad -9493763149 | Nizampet X Roads | Madinaguda |
| Prakash Nagar - | JNTU – 7382324754 | Allwyn X Roads |
| Paryatak Bhavan – 8885636522 | Malaysia Township | Hafeezpet |
| CARE Hospital (Banjara Hills) | Shilparamam – 8985983467 | Kondapur |
| NMDC -8885439722 | Bio Diversity | Kothaguda X Roads |
| Mehidipatnam – 9493035592 | Gachibowli ORR – 7382925897 | Botanical Garden |
| Aramghar – 7382983690 | Shamshabad(Opp.RGIATraffic PS | Gachibowli ORR - 7382925897 |
| Shamshabad (Opp. RGIA Traffic PS) | | Shamshabad (Opp. RGIA Traffic P.S) |

**ముఖ్య గమనిక**

1. ఈ ఉచిత ప్రయాణ **సౌకర్యం "Shamshabad (Opp. RGIA Traffic P.S.)"** బోర్డింగ్ పాయింట్‌ను ఎంపిక చేసుకుని హైదరాబాద్–బెంగళూరు రిజర్వేషన్ టికెట్ బుక్ చేసుకున్న ప్రయాణికులకు మాత్రమే వర్తిస్తుంది.
2. సాయంత్రం 6.00 గంటల తర్వాత Shamshabad (Opp. RGIA Traffic PS) చేరుకునే బెంగుళూరు సర్వీసులకు మాత్రమే ఈ ఉచిత ప్రయాణ సౌకర్యం అందుబాటులో ఉంటుంది.
3. ఈ సౌకర్యం ప్రయాణికుల ప్రయాణ తేదీన మాత్రమే చెల్లుబాటు అవుతుంది.
4. ప్రయాణికులు తమ చెల్లుబాటు అయ్యే రిజర్వేషన్ టికెట్‌ను చూపించి, పై పేర్కొన్న **AC, AJ లేదా AK** పుష్పక్ AC ఎయిర్‌పోర్ట్ లైనర్ బోర్డింగ్ పాయింట్ల నుంచి "Shamshabad (Opp. RGIA Traffic P.S.)" వరకు ఉచితంగా ప్రయాణించవచ్చు.
5. ఇట్టి సర్వీసును బెంగుళూరు రూట్ ఫీడర్ సర్వీసుగా వినియోగించుకొనగలరు

ప్రయాణికులు తమ దూరప్రాంత ప్రయాణాల టికెట్ బుకింగ్ కోసం **tgsrtcbus.in / TGSRTC Official online booing app** ని వినియోగించగలరు.

హైదరాబాద్–బెంగళూరు మార్గంలో ప్రయాణించే ప్రయాణికులు ఈ ప్రత్యేక సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకొని సమయాన్ని ఆదా చేసుకుంటూ క్షేమంగా, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని ఆస్వాదించాలని VC&MD, TGSRTC గారు **విజ్ఞప్తి చేశారు.**

**PUBLIC RELATION OFFICER**
**TGSRTC, BUS BHAVAN, HYDERABAD**